AP POSTAL H/RMY/101/2018-20

కోస్తా ఎన్‌కౌంటర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 232 | శనివారం, ఫిబ్రవరి 2, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam

- ఎస్‌బిఐ కష్టమర్ల ఖాతాల వివరాలకు పొంచి ఉన్న ముప్పు
- గాలికొదిలేసిన ముంబాయి సర్వర్ నిర్వహణ
- చేతుల్లో లక్షలాది మంది వివరాలు?
- ఇండియాటుడే, జీ బిజ్ సహా ప్రధాన పత్రికల్లో కథనాలు
- ఖాతాల్లో సొమ్ములు భద్రమేనా?



సర్వర్.. టెర్రర్

బ్యాంకుల్లోనే భద్రత కరువైతే.. ఖాతాల్లో సొమ్ములకు రెక్కలు వస్తే.. ఎవరికి చెప్పుకోవాలి?. సురక్షితం అనుకున్న చోటే అరక్షితం అంటూ సమాచారం బయటకు పోతూ ఉంటే ఏం చేయాలి?.ఇవి ఇప్పుడు ఎస్‌బిఐ కష్టమర్లను వేధిస్తున్న ప్రశ్నలు. దేశవ్యాప్తంగా ఎస్‌బిఐ కష్టమర్ల ఖాతాల నిర్వహణకు సంబంధించి సర్వర్‌ను గాలికొదిలేసారన్న వార్తలు ప్రకంపనలు పుట్టిస్తున్నాయి.

కోస్తా ఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం :
ప్రపంచంలో ఎవరైనా సరే తమ సొమ్ములను భద్రంగా భద్రపరుచుకునే వ్యవస్థ బ్యాంకింగ్ రంగమని భావిస్తారు. ఒక దేశానికి రక్షణ అందించే ఆర్మీ, దేశ భద్రత విభాగాలు ఎంత ముఖ్యమో అదే విధంగా దేశానికి ఆర్థిక భద్రతను, ఆర్థిక పరిపుష్టిని అందించేదే బ్యాంకింగ్ రంగం. అందుకే బ్యాంకుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. అక్కడి ఉద్యోగులు సైతం ఈ వ్యవస్థను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తుంటారు. ఎక్కడా లేని సెక్యూరిటీ బ్యాంకుల్లో ఉంటుందన్న నమ్మకం నిన్నటి వరకు ప్రజలతో పాటు ఆయా బ్యాంకుల ఖాతాదారులు, ఉద్యోగుల్లో ఉంటే..తాజాగా వెలుగులోకి వచ్చిన ఘటన ఆ నమ్మకానికి తూట్లు పొడుస్తోంది. ఎస్‌బిఐలోని బ్యాంకు ఖాతాదారుల ఖాతాల నిర్వహణ, పాస్‌వర్డ్‌లు, మొబైల్స్‌కు పంపే మెసేజ్‌లు తదితర వ్యవహారాలకు - మిగతా 2లో..

వరాల బడ్జెట్



న్యూఢిల్లీ : 2014లో అధికారం చేపట్టిన తర్వాత మోడీ నేతృత్వంలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. మోడీ ప్రభుత్వంలో ఇప్పటివరకూ నాలుగు బడ్జెట్లను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ.. ఈసారి బడ్జెట్‌కు దూరంగా ఉన్నారు. ఆయన అస్వస్థతో ఉండటంతో ఆయన బదులుగా కేంద్ర మంత్రి పీయూష్ గోయిల్ బడ్జెట్ ను సభలో ప్రవేశ పెట్టారు.

బడ్జెట్‌లో.. ఓటెత్తిన వరాలు

రైతులు, కార్మికులు, ఉద్యోగులను ఆకట్టుకునేలా.. త్వరలో సార్వత్రిక ఎన్నికలు. మళ్లీ ప్రజలందరినీ ఆకట్టుకోవాలంటే.. అందరికీ ప్రయోజనం కలిగించే అంశాలు బడ్జెట్‌లో ఉండాలి. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడిస్తూనే, వరుసగా వరాల జల్లును కురిపించారు. ఈ బడ్జెట్. ముఖ్యంగా రైతులకు బలమైన ఊరట, వేతన జీవికి పన్ను మినహాయింపులు భారీగా లభించాయి. ఆ వివరాలన్నీ సంక్షిప్తంగా....

- ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ కింద 5 ఏకరాల లోపు రైతులకు ఏటా రూ.6,000 చెల్లిస్తారు. దీనిని రూ2,000 చొప్పున మూడు విడతలుగా అందిస్తారు. ఈ మొత్తం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పడుతుంది. మొత్తం 12 కోట్ల మంది చిన్న రైతులు దీని నుంచి లబ్ధి పొందుతారని అంచనా. దీనికోసం మొత్తం రూ.75,000 కోట్లను కేటాయించారు.
- ఆదాయ పన్ను పరిమితి రూ.5 లక్షలకు పెంపు. రూ.6.5లక్షల వరకు ఆదాయం ఉండి ప్రావిడెంట ఫండ్, ప్రతిపాదిత పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టే వారు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.2లక్షల వరకు గృహరుణాలు, ఆరోగ్య బీమా, జాతీయ పింఛను పథకానికి చెల్లించే వారికి మినహాయింపు లభించనుంది. దీంతో మూడు కోట్ల మంది ప్రజలకు రూ.18,500 కోట్ల మేరకు లబ్ధి పెరుగుతుంది.
- ఉద్యోగుకు చెల్లించే గ్రాట్యూటీ - మిగతా 2లో..



సాక్షి పత్రికల దహనం..
టిడిపి దివాలా కోరుతనానికి నిదర్శనం

వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి

కోస్తాఎన్‌కౌంటర్, రాయవరం :
సాక్షి దిన పత్రిక ప్రతులు దహనం చేయడం తెలుగుదేశం పార్టీ దివాలా కోరుతనానికి అద్దం పడుతుందని వైఎస్ఆర్ సి పి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు శుక్రవారం బిక్కవోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ టిడిపి అవినీతిని బయట పెడుతున్న పత్రిక సాక్షి అని, ఆ అక్కసుతోనే డ్వాక్రా మహిళలను పురికొలిపి - మిగతా 2లో..

నల్ల దుస్తుల్లో సీఎం..!

కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి :
కేంద్రం తీరుకు నిరసనగా ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి చేపట్టిన రాష్ట్ర బంద్‌కు సంఘీభావంగా ఏపీ సీఎం చంద్రబాబు నల్ల చొక్కా ధరించి అసెంబ్లీకి వచ్చారు. ఏపీ హక్కుల సాధనకు కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటూ సీఎం కార్యాచరణ ప్రకటించారు. విభజన చట్టం అమలులో కేంద్రం మొండిచేయి చూపిస్తున్నందున, కేంద్రం పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున ఈ రోజు నిరసన దినంగా పాటించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సహాయనిరాకరణకు - మిగతా 2లో..




హోదా బంద్





కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి :
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏపీలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఉదయం నుంచే పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు రోడ్లపైకి చేరుకుని బంద్‌లో పాల్గొన్నారు. విశాఖలోని మద్దిలపాలెం జంక్షన్‌లో వామ పక్షాలు, విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. రైల్వేజోన్, ప్రత్యేక హోదా కోరుతూ చేపట్టిన ఈ బంద్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ బంద్‌కు ఆర్టీసీ కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. విజయవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ బస్టాండ్ ఎదుట హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డితో పాటు పలువురు సీపీఐ నేతలు నిరసనకు దిగారు. రాజమహేంద్రవరంలో సీపీఐ, గుంటూరులో కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. ఈ బంద్‌కు తెదేపా, - మిగతా 2లో..

వీధి దీపాలు లేక ఇక్కట్లు



కోస్తా ఎన్‌కౌంటర్, యానాం :
స్థానిక కనకాల పేట కాలువ గట్టున ఉన్న జంబాడవ ధనలక్ష్మి వీధిలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతం అంతా అంధకారంగా మారడంతో ఏమీ కనపడక పాదాచారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలకు వెళ్ళే చిన్నారులు, ఆ ప్రాంతంలో ఉండే సాయిబాబా ఆలయానికి వెళ్ళే భక్తులు చీకటి పడితే భయంభయంగా ఈ వీధిలో వెళ్ళ వలసిన దుస్థితి వచ్చింది. తక్షణమే అధికారులు స్పం దించి ఈ ప్రాంతంలో దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

19న చలో అమరావతి

మీట్ ది ప్రెస్‌లో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి :
జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావలసిన రిజర్వేషన్లు దశాబ్దలు గడుస్తున్నా అందని ద్రాక్షగానే మారాయని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అన్నారు. పాలకులలో చిత్తశుద్ధి లేకపోవడం.. దళిత సామాజిక వర్గాల పట్ల నిర్లక్ష్యం వల్ల రెండున్నర దశాబ్ధాలుగా ఉద్యమాలు సాగిస్తున్నప్పటికి ఎస్సీ వర్గీకరణ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.దళితుల్లో అన్ని - మిగతా 2లో..



చినబాబు ఏజెన్సీ పర్యటనపై నీలి నీడలు

భద్రత కారణాల రీత్యా గైర్హాజరు..



కోస్తా ఎన్ కౌంటర్, రంపచోడవరం ప్రతినిధి : ఈ నెల రెండో తేదీ స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలోనూ నిర్వహించే బహిరంగ సభకు ఐటీ శాఖ మంత్రి లోకేష్ పాల్గొనేది లేనిది ఇంకా ప్రశ్నార్ధకం గానే ఉంది...వాస్తవాని కి చినబాబు కోసమే భారీ స్థాయిలో ఈ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. కానీ నిఘా వర్గాలు, పోలీసుల అభ్యంతరాల వల్లే ఆధ్యంకులు ఏర్పడ్డట్లు ప్రచారం జరుగు తుంది... రాష్ట్ర మంత్రులు శ్రీ నిమ్మకాయల చినరాజప్ప యనమల రామకృష్ణుడు శ్రావణ్ కుమార్ భూమా అఖిలప్రియ జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా శాసనమండలి వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం జెడ్పీ చైర్మన్ నవీన్ కుమార్ ఎమ్మెల్యేలు ఇతర ప్రముఖులు పాల్గొం టారని స్థానిక శాసన సభ్యురాలు వంతల రాజేశ్వరి శుక్రవారం తెలి పారు . రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పర్యటన ఖరారు కావాల్సి ఉండని శాసన సభ్యురాలు వంతల రాజేశ్వరి సైతం స్వయం గా మీడియా సమావేశం లో తెలిపారు . మారేడుమిల్లి లో తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఎక్ లగ్జరీ టూరిజం కాటేజీలను వారి ప్రారంభిస్తారని అనంతరం స్థానిక జూనియర్ కళాశాలలో పేదరికంపై గెలుపు పసుపు కుంకుమ పెంచిన సామాజిక భద్రత పింఛన్లు పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు పాల్గొంటారని ఆమె తెలిపారు.

అగ్ని ప్రమాదంలో గడ్డి మేటు దగ్ధం



కోస్తా ఎన్‌కౌంటర్, యానాం : యానాం శివారు కనకాల పేట ఏటి గట్టు వద్ద గడ్డి మేటు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమై పోయింది. అగ్ని ప్రమాదం సంభవించి వారం రోజులు కాకుండానే ఇదే ప్రాంతంలో మరో అగ్ని ప్రమాదం జరగడంతో స్థాని కులు ఆందోళనకు గురవుతున్నారు. కనకాల వెంకన్నకు చెందిన గడ్డి మేటు అగ్ని ప్రమాదానికి గురవడంతో రూ. 30వేల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని బాధితులు కోరుకుంటున్నారు.

ప్రత్యేక హోదా కోసం 10 రోజుల ఆందోళన

- తెలుగుయువత నేతలు చెరుకూరి, బోళ్ళ, దంతులూరి



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధన కోసం, విభజన చట్టంలోని హామీల అమలు కోసం తెలుగు యువత ఆధ్వర్యంలో పది రోజుల పాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తూర్పుగోదావరి జిల్లా తెలుగుయువత ఉపా ధ్యక్షులు చెరుకూరి సాయిరాం, కార్య నిర్వాహక కార్యదర్శులు బోళ్ళ వెంకట రమణ, దంతులూరి శ్రీనివాసరాజు (వాసురాజు) తెలిపారు. శుక్రవారం నాడు అమలాపురంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు దేవినేని అవినాష్ పిలుపు మేరకు ఫిబ్రవరి 2వ తేదీ నుండి 11వ తేదీ వరకూ ప్రత్యేక హెూదా సాధన ఉద్యమం నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 2వ తేదీన యువతతో మానవ హారాలు, 3వ తేదీన రహదారుల వెంట మొక్కలు నాటడం, 4వ తేదీన క్యాండిల్ ర్యాలీలు 5వ తేదీన గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకూ ఆయా ప్రాంతాల్లో సైకిల్/ బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీన తెలుగు యువత సమా వేశం నిర్వహించి ప్రత్యేక హెూదా గళం విప్పుతామని చెప్పారు. ఫిబ్ర వరి 7వ తేదీన ఆయా కేంద్రాల్లో తెలుగుయువత కార్యకర్తలు మౌన దీక్ష చేపడతామని, 8వ తేదీన రోడ్లు ఊడ్చి నిరసన తెలియజేస్తామని తెలిపారు. 9వ తేదీన నల్ల దుస్తులు, నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేస్తామని ప్రకటించారు. 10వ తేదీన దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక హెూదాను ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్ధనలు నిర్వహిస్తామన్నారు. 11వ తేదీన ఢిల్లీలో చంద్ర బాబు దీక్షకు కూర్చుంటున్న నేపథ్యంలో జిల్లాల వారీగా తెలుగు యువత ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా నిరాహార దీక్షలు చేస్తామని సాయిరాం, వెంకట రమణ, వాసురాజు వెల్లడించారు.


విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం





కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణంలో స్థానిక పెద్ద మసీదు సెంటర్‌లో బాబా షామియానా మేడపై ప్రమాదవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు రావడంతో బయట షెడ్ నుంచి లోపల వరకు మంటలు వ్యాపిం చాయి. అక్కడ స్థానికులు చూసి హుటాహుటిన మంటలు అదుపు చేసి వెంటనే ఫైర్ ఆఫీస్‌కి సమాచారం అందిచారు. వెంటనే కొద్దిపాటి వ్యవధిలో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తెలియజేస్తూ కరెంట్ మీటర్లు పాడైపోవడంతో దానికి తోడు వైరింగ్ కూడా మరింత పాడవడంతో ఈ ప్రమాదం జరిగిందని ఫోన్ చేసిన వెంటనే వెంటనే స్పందించి ఫైర్ సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అని ఫైర్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఫైర్ సిబ్బంది మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కరెంట్ సార్ చెట్టు వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తమ తమ కరెంట్ వైరింగ్ చెక్ చేసుకోవాలని ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన మాకు సమాచారం అందించవచ్చని ఈ ప్రమా దంలో సుమారు కొద్దిపాటి నష్టం జరిగిందని తెలిపారు.

అగ్ని బాధితులకు వంట సామగ్రి వితరణ



కోస్తా ఎన్ కౌంటర్, ఆలమూరు : మండల కేంద్రం అలమూరులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో తటకిళ్లు పూర్తిగా దాగ్నం కాగా లక్ష రూపాయల ఆస్తినష్టం సంభ వించింది. ఈ మేరకు శుక్రవారం ప్రమాద విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రవాస భారతీ యుడు ఆర్థిక సహకారం అందించగా స్థానికంగా ఉన్న ఆయన స్నేహితులు వంట సామగ్రి కొనుగోలు చేసి బాధితురాలు ముంగమూరి అప్పాయ్యమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బలగం శివ,కోపనాతి శ్రీను,మట్టా నాగరాజు, నాతి లక్మణ రావు,సుకిరాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

సర్వర్ టెర్రర్

సంబంధించి ముంబయిలో ఒక సర్వర్ ఉంటుంది. దీనిని ఒక పాస్‌వర్డ్‌తో అత్యంత రహస్యంగా నిర్వహించవలసి ఉంటుంది. అలాగే ఖాతాదారు లకు సంబంధించి సమాచారాన్ని పూర్తి గోప్యతతో ఉంచాల్సి ఉంటుంది. అటువంటి సర్వర్‌ను సుమారు రెండు నెలలు పైగా సక్రమంగా నిర్వహించకపోవడం...లక్షలాది మంది ఖాతాదారుల రహస్య సమాచారం లీకు అయిందన్న విషయాలను టెక్ క్రంచ్ అనే సంస్థ వెలుగులోకి తీసుకు వచ్చింది. ఇది ఎంత కాలం నుంచి జరుగుతుందన్న విషయం తేలాల్సి ఉందన్న విషయాన్ని వెల్లడించింది. దీనినిబట్టి ఎస్‌బిఐలో ఖాతాదారుల సమాచారం ఏ మేరకు భద్రంగా ఉందో తేటతెల్లమవుతోంది. వాస్తవానికి ఈ తరహా లీకేజీలు ఏవో హాలీవుడ్ సినిమాల్లో...క్రైం థ్రిల్లర్లగా చూస్తూ ఉంటాము. కొన్ని నెలల క్రితం తమిళ హీరో విశాల్, యాక్షన్ కింగ్ అర్జున్లు నటించిన అభిమన్యుడు సినిమాలో కూడా ఇదే తరహాలో ప్రజలను మాయ చేసి వేల కోట్లు మూడవ కంటికి తెలియకుండా దోచే యడం అప్పట్లో అందరిని ఆలోచింపచేసింది. ఇప్పుడు ఎస్‌బిఐ సర్వర్‌ను నిర్లక్ష్యంగా నిర్వహించడంపై వస్తున్న కథనాలు ఖాతాదారుల్లో భయాన్ని పెంచుతోంది.

డేంజర్ బెల్

దేశవ్యాప్తంగా ఎస్‌బిఐ,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి నేషనలైజ్డ్ బ్యాంకులతో పాటు ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రైవేటు బ్యాంకులు ప్రజలకు ఆర్థిక సేవలందిస్తున్నాయి. ముఖ్యంగా మన దేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యంత ఎక్కువ బ్రాంచిలు, కష్టమర్లు కలిగిన బ్యాంకుగా గుర్తింపు పొందింది. ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఖజానాలకు సంబంధించిన అకౌంట్లు, పెద్ద పెద్ద పరిశ్రమలు,సంస్థలు ఈ బ్యాంకు ద్వారానే తమ లావాదేవీలు నిర్వహిస్తూ ఉంటారు. దశాబ్ధాల తరబడి దేశంలో కష్టమర్ల నమ్మకాన్ని చూరగొంటూ నెం.1 స్థాయికి ఎస్‌బిఐ చేరుకుంది. దేశ వ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలు ఎస్‌బిఐ ద్వారా నిత్యం జరుగుతూ ఉంటాయి. కోట్లాది మంది కష్టమర్లు ఈ బ్యాంకుకు నమ్మకమైన ఖాతాదారులు. ఇంత పెద్ద ఆర్థిక వ్యవస్థను అత్యంత సమర్ధ వంతంగా..సురక్షితంగా నిర్వహించాల్సిన బ్యాంకింగ్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం ఈతరహా ఘటనలకు ఎంత వరకు బాధ్యత వహిస్తారు అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రపంచం టెక్నాలజీ పరంగా శరవేగంగా దూసుకుపోతుంది. ఈ కంప్యూటర్ యుగంలో ఏ మాత్రం నొప్పి తెలియ కుండా మనం సురక్షితంగా దాచుకున్న సొమ్మును దోచేస్తున్నారు. హ్యాకర్ల బెడద కూడా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోంది.ఒక ఖాతాదారుడు తన ఖాతాలో తన జీవితావసరాలకు, కుటుంబ భవిష్యత్తుకు కొన్ని లక్షల రూపాయలు దాచుకుంటే..ఈ విధంగా తన ఖాతాకు సంబంధించి రహస్య సమాచారం హ్యాకర్ల చేతికి చిక్కితే అతడి పరిస్థితి ఏమిటి? ఇప్పటికే దేశవ్యాప్తంగా సైబర్ క్రైం కేసులు పెరుగుతున్నాయి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మీ ఏటిఎం కార్డు అప్‌డేట్ చేయాలని, ఓటీపి వస్తుందని వెంటనే చెప్పాలని కంగారు పెడతారు. దీంతో చాలా మంది తమ ఫోన్‌కు వచ్చిన ఓటీపీ నెంబర్లను చెప్పి సొమ్ములను పోగొట్టుకుంటు న్నారు. కొన్ని నెలల క్రితం హైదరాబాద్‌లో ఒక ఘరానా మోసం వెలుగు చూసింది. బ్యాంకు ఖాతా దారులకు సంబంధించి వారి ఖాతాల నెంబర్లు, పాస్‌వర్డులు, తదితర వివరాలను సంగ్రహించిన ఒక ముఠా...అత్యంత లాఘవంగా కోట్లాది రూపాయలను దోచేసాయి. ఈ తరహా సైబర్ మోసాలు ప్రస్తుత యుగంలో సర్వసాధారణంగా మారుతున్నాయి. ఇప్పుడు వెలుగు చూసిన ఎస్‌బిఐ సర్వర్‌ను నిర్లక్ష్యంగా గాలికొదిలేసిన వ్యవహారం వల్ల ఇప్పటికే లక్షలది మంది ఖాతాల గుట్టు ఎవరి చేతిల్లోకి చేరిందో అర్ధం కాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతానికైతే సర్వర్‌ను చక్కదిద్దామని ఎస్‌బిఐ అధికారులు చెబుతున్నారు. కానీ తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందో ఎవరూ ఊహించలేరు.

క్విక్ దోపిడీ

వెంటనే నెట్ బ్యాంకింగ్, డెబిట్/క్రెడిట్ కార్డుల పాస్ వర్డ్, పిన్ నంబర్లను మార్చేసుకోవడం మేలు. లక్షల మంది అకౌంట్ నంబర్లు, బ్యాలెన్స్, ఫోన్ నంబర్లు వంటి వివరాలు స్టోర్ అయి ఉన్న ఎస్బీఐ సర్వర్ డేటా లీక్ అయినట్లు టెక్ క్రంచ్ అనే సంస్థ వెల్లడించింది.ముంబైలోని సర్వర్ దాదాపు రెండు నెలల పాటు ఎటువంటి పాస్ వర్డ్ సెక్యూరిటీ లేకుండా వదిలేయడంతో గుర్తు తెలియని వ్యక్తులు దాన్ని యాక్సిస్ చేశారు. కాన్ఫిడెన్షియల్ డేటా అంతా లీక్ అయినట్లు టెక్ క్రంచ్ చెబుతోంది. మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా బ్యాంకు బ్యాలెన్స్, మినీ స్టేట్మెంట్ వంటి వివరాలను వెల్లడించే 'ఎస్బీఐ క్విక్' సర్వర్ నుంచి ఈ డేటా లీక్ జరిగిందని చెప్పింది. బ్యాంకు తమ కస్టమర్లకు పంపే మెసేజెస్ కూడా లీక్ అయ్యాయని తెలిపింది. సోమవారం ఒక్క రోజే బ్యాంకు 30 లక్షల మందికి మెసేజెస్ పంపిందన్నారు. తాము కూడా సర్వర్ ను యాక్సిస్ చేశామని, అయితే ప్రస్తుతం సర్వర్ సేఫ్ గానే ఉందని టెక్ క్రంచ్ వివరించింది.అయితే ఇప్పటికే లీక్ అయిన డేటా ఆధారంగా భారీ మొత్తంలో బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లను టార్గెట్ చేసి దోచేసుకునే అవకాశం ఉందని టెక్నికల్ రీసెర్చర్లు హెచ్చరిస్తున్నారు. వెంటనే ఎస్బీఐ అకౌంట్ హోల్డర్లు తమ పాస్ వర్డ్స్ మార్చుకోవడం మేలని చెబుతున్నారు. అయితే ఎస్బీఐ క్విక్ కు ఎప్పుడూ కాల్ చేయని కస్టమర్ల డేటా సేఫ్ గానే ఉంటుందన్నారు.

వరాల బడ్జెట్

మొత్తాన్ని రూ.10 లక్షల నుంచి రూ.20లక్షలకు పెంపు

- రూ. 40 వేల నుంచి రూ.50 వేలకు స్టాండర్డ్ డిడక్షన్ పెంపు .
- రెండో గృహానికి కూడా అద్దె చెల్లించే వారికి ఆ మేరకు ఆదాయ పన్ను మినహాయింపు.
- పోస్టాఫీస్ పొదుపు పథకాలపై వచ్చే వడ్డీపై టీడీఎస్ రూ.10 వేల నుంచి రూ.40 వేలకు పెంపు.
- ఇంటి అద్దెలపై టీడీఎస్ రూ.1.80 లక్షల నుంచి రూ.2లక్షలకు పెంపు.
- ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 54 కింద రెండు ఇళ్లపై పెట్టుబడులు పెట్టవచ్చు. దీనికి సంబంధించి రూ.2 కోట్ల వరకు మూలధన లబ్ధి (కేపిటల్స్ గెయిన్స్) నుంచి మినహాయింపు. జీవిత కాలంలో ఇది ఒక్కసారి మాత్రమే వర్తిస్తుంది. అలాగే పేదలకు ఇళ్ల పథకం కింద 2020లోపు రిజిస్టర్ చేసుకొన్న గృహ ప్రాజెక్టులకు ఆదాయపన్ను మినహాయింపు.
- పన్ను చెల్లింపుదారులు, పన్ను అధికారులకు మధ్య ఎటువంటి సంబంధం లేకుండా చేస్తామని పీయూష్ గోయల్ చెప్పారు. పన్ను వ్యవస్థను పూర్తిగా కంప్యూటరీకరిస్తాం అని వెల్లడించారు.
- ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధిని రూ.62,574 కోట్ల నుంచి రూ.76,800 కోట్లకు పెంచారు. కేటాయింపుల్లో 35శాతానికి పైగా పెంపు.
- రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కు రూ.750 కోట్ల కేటాయింపు. దీంతో పాటు పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమకు చెందిన రైతులు తీసుకొన్న కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలపై 2శాతం వడ్డీ రాయితీ.
- ప్రకృత్తి విపత్తులకు గురైన ప్రాంతాల్లోని రైతులు తీసుకొన్న రుణాలపై 2 శాతం వడ్డీ రాయితీ, దీంతోపాటు సకాలంలో చెల్లింపులు చేసిన వారికి 3శాతం వడ్డీ రాయితీ.
- ప్రధాన మంత్రి శ్రమ్ యోజన కింద నెలకు రూ.3,000 పింఛను చెల్లిస్తారు. దీనికోసం సంఘటిత రంగ కార్మికులు నెలకు రూ.100 చెల్లించాలి. ఈ పథకం కింద ఐదేళ్లలో 10కోట్ల మంది లబ్ధి పొందే అవకాశం ఉంది.
- రక్షణ బలగాలకు రూ.3,00,000 కోట్లకు పైగా కేటాయింపులు. అవసరమైతే అదనపు నిధుల కేటాయింపు.
- సైనిక దళాల వేతనాల పెంపు. వన్ ర్యాంక్ వన్ పింఛన్‌కు రూ.35,000 కోట్ల కేటాయింపు
- నీతి ఆయోగ్ గుర్తించిన తొమ్మిది విభాగాల్లో క ృత్రిమ మేధకు సంబంధించిన పోర్టళ్ల అభివ ృద్ధి.
- మారుమూల ప్రాంతాల్లో పక్కా రోడ్ల నిర్మాణాకి రూ.19,000 కోట్లు.
- హైడ్రోకార్బన్ల దిగుమతులు తగ్గించుకోవడానికి చర్యలు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన సిఫార్సుల అమలుకు ప్రయత్నాలు.
- ఈశాన్య భారత దేశానికి కేటాయింపులు రూ.58,166 కోట్లకు పెంపు. గత ఏడాదితో పోలిస్తే ఇది 21శాతం అదనం.
- భారతీయ సినీ నిర్మాణ సంస్థలకు సింగిల్ విండో క్లియరెన్స్. ఇది ఇప్పటి వరకు విదేశీ సంస్థలకు మాత్రమే ఉంది. సినీ పైరసీ అరికట్టడానికి సినిమాటోగ్రఫీ చట్టం.
- రూ.5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ ఉన్న వారు మూడు నెలలకోసారి జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయవచ్చు.
- వచ్చే ఐదేళ్లలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. వచ్చే ఎనిమిదేళ్లలో 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది.

దేశ సమగ్ర వికాసమే మోదీ లక్ష్యం: గోయల్

దేశ సమగ్ర వికాసమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని కేంద్ర ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి వర్గానికి మేలు కలగాలనేది తమ ఆశయమని స్పష్టం చేశారు. "రైతులకు ఏటా రూ.6వేలు చొప్పున చెల్లించాలనే నిర్ణయం చరిత్రాత్మకమైనది. సంవత్సరానికి రూ.6వేల ఆర్థిక సహాయం చిన్న రైతులకు గొప్ప ఊరట. ఆర్థిక క్రమశిక్షణ పాటించి, నిధులు పొదుపు చేసి రైతులకు మేలు చేస్తున్నాం. రైతుల కోసం మేం తీసుకున్న నిర్ణయం ఎవరూ తీసుకోలేదు. 12.5 కోట్ల మంది రైతులకు ఈ పథకం ద్వారా మేలు కలుగుతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 2018 డిసెంబరు నుంచే అమలు చేయాలని నిర్ణయించాం. అసంఘటిత రంగ కార్మికులకు మేలు చేసే పింఛన్ పథకం కూడా చాలా గొప్పది. పింఛన్ పథకం ద్వారా కోట్లాది మందికి ప్రయోజనం కలుగుతుంది. ఇప్పటికే ముద్ర రుణాల ద్వారా అసంఘటిత రంగ కార్మికులను ఆదుకున్నాం. నామమాత్రమైన రూ.100 ప్రీమియం చెల్లిస్తే రూ.3వేలు పింఛను ఇస్తాం" అని పీయూష్ గోయల్ వెల్లడించారు.

19న చలో అమరావతి

కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందాలన్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కల సాకారం కావడం లేదన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 19 న మాదిగల విశ్వరూపం పేరుతో చలో అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణకు మద్ధతుగా అసెంబ్లీలో తీర్మానం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణాలో కూడా వర్గీకరణకు మద్ధతు ప్రకటించారన్నారు. అయితే విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆ ఊసెత్తకపోవడం బాధాకరమని, అందుకు ఆయనపై వస్తున్న ఒత్తిళ్ళే కారణమని విమర్శించారు. రిజర్వేషన్ ఫలాలు ఒక కులానికే గాక జనాభా దామాషాపై రిజర్వేషన్లను వర్గీకరించాలని లోకూర్ కమిటీ 1965లోనే సిఫార్సు చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పులు వెలువరించినా, అనేక కమిషన్లు సిఫార్సు చేసినా, చాలా రాష్ట్రాల శాసనసభలు తీర్మానాలు ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం.. రాజ్యాంగంలో ఆర్టికల్ 341ను సవరించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎలాంటి కమిటీ నివేదికలు లేకుండా, సర్వేలు జరగకపోయినా,అడగకపోయినా అగ్రవర్ణాల్లో పేదలకు విద్యా, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిందన్నారు.అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలియజేయడం, పార్లమెంట్ ఆమోదించడం అన్నీ చకా చకా జరిగిపోయాయన్నారు. అదే వర్గీకరణ విషయంలో ప్రజల డిమాండ్ ఉన్నా, చాలా రాష్ట్రాలు ఆమోదం తెలియ జేసినా ఎందుకు కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ప్రశ్నించారు. అలాగే కాపులను బీసీల్లో చేరుస్తామని చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా సానుకూల నిర్ణయం రాకపోవడంతో ఇపుడు అగ్రవర్ణాల పది శాతం రిజర్వేషన్లలో కాపులకు ప్రత్యేకంగా ఐదు శాతం కోటా కేటాయిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆయా వర్గాలకు ప్రయోజనం కల్పించడంలో వేగంగా స్పందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల విషయంలో మాత్రం అదేవిధంగా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రిజర్వుడ్ పార్లమెంట్ నియోజకవర్గాలుండగా ఏ పార్టీ కూడా మాదిగ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించడం లేదని మండిపడ్డారు. బీసీ కార్పొరేషన్ ఉన్నా బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం దళితుల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కృష్ణ మాదిగ డిమాండ్ చేసారు. తమ డిమాండ్‌కు నిజాయితీగా అండగా ఉండే వారికి వచ్చే ఎన్నికల్లో మద్ధతు ఇస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కె. పార్ధసారథి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు, సూర్య సంపాదకులు వివిఎస్ కృష్ణకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించగా కార్యదర్శి జెవివి గణపతి స్వాగతం పలికారు. జాయింట్ సెక్రటరీ పాలపర్తి శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

నల్ల దుస్తుల్లో సీఎం..!

నిరసనగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు నల్లదుస్తులు ధరించి రావాలని సీఎం సూచించారు. ఈ నేపథ్యంలో పలువురు సభ్యులు కూడా నల్లదుస్తులు ధరించి సభకు హాజరయ్యారు.

టిడిపి దివాలా కోరుతనానికి నిదర్శనం

సాక్షి పత్రికలను దహనం చేయించడం తెలుగుదేశం పార్టీ రాజకీయ దగాకోరు తనానికి నిదర్శనమని, ఒకప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సాక్షి పత్రికను వై ఎస్ ఆర్ సి పి తోక పత్రిక అని సంబోధించారు అని ,ఈ రోజున ఆ తోక పత్రికే ఈరోజు చంద్రబాబునాయుడుకు ముచ్చెమటలు పట్టిస్తుందని, అధికార తెలుగుదేశం పార్టీ డ్వాక్రా సంఘాలకు మేలు చేసేది వాస్తవం అయితే సాక్షి కథనాలకు వివరణ ఇవ్వాలని సాక్షి పత్రిక ప్రతులు దహనం చేస్తే వాస్తవాలు మరుగున పడిపోతాయా అని కృష్ణారెడ్డి ప్రశ్నించారు, టిడిపి పార్టీ కి దమ్ముంటే వాస్తవం పేపర్ లో ఉంటే తెలుగుదేశం పార్టీకి భజన చేసే పచ్చ పత్రికల ద్వారా వాస్తవాలు ప్రజలకు తెలియచేయాలని, అంతేకాని డ్వాక్రా మహిళల ముసుగులో తెలుగుదేశం శ్రేణులు ఆడుతున్న నాటకానికి ఇకనైనా తెరదించాలని, 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలను బేషరతుగా మాఫీ చేస్తానని, బంగారు ఆభరణాలు నేరుగా ఇంటికి పంపిస్తానని ఇచ్చిన హామీని పాత్ర అక్కా చెల్లెమ్మలు ఇంకా మరిచిపోలేదని, గత ప్రభుత్వాల పాలనలో డ్వాక్రా గ్రూపులకు బ్యాంకుల నుండు ఎంతో గౌరవం లభించేది అని,రుణమాఫీ చేయక డ్వాక్రా గ్రూపులను డిపాల్టర్స్ గా చేసి డ్వాక్రా గ్రూప్ లో అంటే బ్యాంకులు చీదరించుకునే పరిస్థితి తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వ నిర్వాకం కాదా అని కృష్ణారెడ్డి అన్నారు. వాస్తవాలు డ్వాక్రా అక్కా చెల్లెమ్మలు గమనిస్తున్నారని ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సరైన సమయం కోసం వేచి చూస్తున్నారని కృష్ణారెడ్డి అన్నారు.

హోదా బంద్





కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. బంద్‌కు సంఘీభావంగా సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్లబ్యాడ్జీలు ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. లారీ ఓనర్స్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రైవేటు పాఠశాల, కళాశాల సంఘాలు కూడా బంద్‌కు సంఘీభావం తెలిపాయి. బంద్ సందర్భంగా జరిగే ర్యాలీలు, నిరసన ప్రదర్శనల్లో తెదేపా నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. ఉద్యోగులు కూడా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైనట్లు అమరావతి ఉద్యోగ ఐకాస అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఏపీఎన్‌జీవో సంఘం బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌కు భాజపా, వైకాపా, జనసేన దూరంగా ఉన్నాయి. రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, విభజన హామీలను అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ఉదయం నుంచే ప్రత్యేకహెూదా సాధన సమితితో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. ఆర్టీసీ బస్సులు కదలకుండా నిరసనకారులు ఆందోళన చేపట్టారు. దీంతో పలుచోట్ల బస్సులు నిలిచిపోయాయి. రాజమహేంద్రవరం, గుంటూరు, కడపతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ బంద్ కొనసాగింది. విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ముందు తెదేపా, కాంగ్రెస్‌తో పాటు వామపక్షాల నేతలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. పలువురు ఆందోళనకారులు రోడ్డుపై అడ్డంగా పడుకుని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, హెూదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోదా బంద్ ప్రశాంతం





కోస్తా ఎన్ కౌంటర్, కరప : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం కరప లో బందు నిర్వహించారు. అధికార పార్టీ ఆధ్వర్యంలో ప్రశాంతంగా, ప్రజలకు ఆటంకంగా లేని విధంగా ఈ బంద్ జరిగింది. కరప ఎంపిపి గుబ్బల శ్రీనివాసరావు, సేవ మిత్ర ఏరియా కోఆర్డినేటర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డి ఎల్ ఓ డి హెచ్ వి సాంబశివరావు, మండల తెలుగుదేశం అధ్యక్షులు దేవు వెంకన్న ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది. ప్రధాని మోడీకి మంచి బుద్ది ప్రసాదించాలని కోరుతూ విజయ బ్యాంకు నుంచి మార్కెట్ గణపతి ఆలయం వరకు నాయకులు పొర్లుదండాలు పెట్టారు. అనంతరం మార్కెట్ సెంటర్లో ధర్నా నిర్వహించారు .అక్కడ నుంచి హైస్కూల్ సెంటర్ వరకు ప్రశాంతంగా నిరసన ర్యాలీ జరిపారు. ట్రాఫిక్కు కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ,ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఈ బందు జరిపారు. దారిపొడవునా కరప పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చిట్టి బాబు,సిబ్బంది సహకరించారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని, అలాగే ఈ సమావేశాల్లోనే పోలవరం నిధులు, రైల్వేజోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నేటి నుంచి 13వ తేదీ వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు నేతృత్వంలో ప్రతిరోజు నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయం కుముగ్గురు మోడీ లు అయిన ప్రధాని మోడీ, కెసిఆర్ మోడీ, జగన్ మోడీల త్రయానికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాన్ని తిప్పికొట్టాలని సూచించారు. పెద్ద ఎత్తున పార్టీ కేడర్ తో పాటు స్కూల్ విద్యార్థులు ఆందోళనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రవాణా వ్యవస్థకు గానీ, ప్రజలకు గాని ఎలాంటి ఆటంకం లేకుండా అధికార పార్టీ ప్రతిష్ట నిలబడేలా ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుబ్బల ప్రసాద్, వెంకటలక్ష్మి, నాగం బాబులు, ఏం ఏ స్వామి, పెండం పట్టాభి, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, పోలిశెట్టి తాతీలు, బండారు రాంబాబు, నల్లా అన్నవరం, చోడపునీడి గోవింద రాజు, భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో..



కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో భందు నిర్వహించారు.ప్రధాని నరేంద్ర మోడీ వైఖరి నశించాలి అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఏపి కి న్యాయ భద్ధంగా రావలసిన నిధులు విడుదల చేయటంలో బిజెపి ప్రభుత్వం కక్షగా వ్యవహ రిస్తుంద నీ ఆరోపించారు.విభజన హామీ చట్టాన్ని విస్మరించి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.ప్రత్యేక హోదా వస్తే మన ఉద్యోగాలు, అభివృద్ధి చెందివుండేదని అన్నారు. ప్రత్యేక హోదా ప్రక టించే వరకు ప్రజలంతా కలిసి కట్టుగా ఉద్యమించాలని కోరారు. హోదా ఇవ్వక పోవడం వలన ఏపి రాష్ట్రానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొం టుం దని అన్నారు. వర్తక సంగాలు,విద్యార్థులు,ప్రైవేట్ విద్యా సంస్థలు భంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఎండీ ముణ్ణిర్, కారం దరయ్య, సీపీఎం నాయకులు మదివి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు కొల్లూరి సత్యనారాయణ,వలపర్ల రాములు, సమ్మయ్య గౌడ్,టిడిపి నాయకులు చీమల వెంకటేశ్వర్లు, మాచర్ల వెంకటేశ్వర్లు, స్వవిల్ సుభాష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో..



నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా 5కోట్ల ఆంధ్రులను నమ్మక ద్రోహం బిజెపి ప్రభుత్వం చేసిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి మంగరాజు తెలిపారు. ప్రత్యేక హోదా సాధన కోరుతూ సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన బిజెపి ప్రభుత్వంతో నాలుగున్నరేళ్లు అంటకాగి తెలుగు ప్రజల్ని చంద్ర బాబు మోసం చేశారని ఆయన తెలిపారు. ప్రత్యేక హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీ మేలని హోదా సంజీవని కాదని చంద్రబాబు ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్నారనీ మళ్లీ మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో మాట మార్చి ప్రత్యేక హోదా సాధన కోరుతూ ధర్మపోరాట దీక్షలు నవనిర్మాణదీక్షలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన తెలిపారు. విభజన హామీలు కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగరాజ పట్నం పోర్టు, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నాలుగున్నరేళ్ల ఇప్పటికి కార్యరూపం దాల్చలేదని విభజన హామీలను నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 11 రాష్ట్రాలకు నేడు ప్రత్యేక హోదా అమలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వడానికి 14 ఆర్థిక సంఘం సాకుగా చూపుతున్నారని ఆయన విమ ర్శించారు. ప్రత్యేకహోదా సాధనతో పరిశ్రమలతోపాటు యువతకు ఉపాధి కల్పన జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వెట్టి సుబ్బన్న మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తీసుకురావడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమైందని మరలా ఎన్నికలు రాబోతున్న సమయంలో ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల్ని ప్రలోభ పరిచే కార్య క్రమాన్నీ తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతోందని ఆయన విమర్శిం చారు. నాలుగున్నరేళ్ల కాలంలో దోచుకున్న సొమ్మంతా ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేసే కమిటీల్లో ప్రజాప్రతినిధులతో పాటు తెలుగుదేశం కార్యకర్తలు నియమించడం అభ్యంతరకరమని ఆయన తెలిపారు. బాబొస్తే జాబ్ ఇస్తామని అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఉన్న జాబులు అన్ని తీసేశాడని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడానికి బిజెపి, టీడీపీ, వైసీపీల నిరంకుశ వైఖరే కారణమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నాలి శ్రీను మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక హోదా సాధన కోసం జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో వైసిపి, టిడిపి, బిజెపి పార్టీలు ఎక్కడా పాల్గొనడం లేదని వారికి ఎన్నికల ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు అవసరం లేదని ఆయన విమర్శించారు. ఎన్నికలు వస్తున్న సందర్భంగా అనేక తాయిలాలతో తిరిగి ప్రజలను ప్రలోభ పరిచే కార్యక్రమాలకు తెర దీశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్య దర్శి తెల్లం దుర్గా రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో అర్జా ధర్మారావు, సుబ్రమణ్యం, నల్ల భీమశంకరం, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

గండేపల్లిలో..

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలనిడిమాండ్ చేస్తూ ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రమైనా గండేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్



బంద్ విజయవంతంగా జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు రోడ్లపైకి చేరుకుని బంద్‌లో పాల్గొన్నారు.వీరితో పాటు తూర్పుగోదావరి జిల్లా బీసీ విద్యార్థి సంఘా ఉపాధ్యక్షుడు బొల్లి మోహన్ విద్యార్థులు16 నెంబర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. బంద్ సందర్భంగా నిరసన కారులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలు తో పాటు దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, మూయించి వేశారు.ఈ సందర్భంగా జరిగే ర్యాలీలు, నిరసన ప్రదర్శనల్లో తెలుగుదేశం నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించించారు. బంద్‌కు భాజపా, వైకాపా, జనసేన దూరంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గండేపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంపాటి రాజు,సుంకవల్లి రమేష్,ఎల్. రామక ృష్ణ,తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, తూర్పుగోదావరి జిల్లా బీసీ విద్యార్థి సంఘా ఉపాధ్యక్షుడు బొల్లి మోహన్ విద్యార్థులు గ్రామ ప్రజలు నిరసనలో పాల్గొన్నారు.

రావులపాలెంలో..





రాష్ట్రానికి ప్రత్యేకహోదాతో పాటు విభజనహామీలు తక్షణం నెరవేర్చాలని కోరుతూ స్థానిక కళా వెంకట్రావు సెంటర్లో ధర్నా చేపట్టారు. శుక్రవారం కాంగ్రెస్ వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్ నేపథ్యంలో కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆకుల రామక ృష్ణ ఆధ్వర్యంలో రావులపాలెం జాతీయ రహదారిపై ధర్నా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంధర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు కర్రి రామిరెడ్డి, సాధనాల శ్రీనివాస్, గోపి శెట్టి రామచంద్రుడు, సాధనాల సత్యనారాయణ, పోనుగుపాటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్లో..



ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు టెక్కినవారిగూడెం గ్రామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సి బి.ఎన్ జనరల్ సెక్రటరీ గోలి అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జలు, పారేపల్లి నరసింహ మూర్తి పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయం



కోస్తా ఎన్‌కౌంటర్, కపిలేశ్వరపురం : మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన వేల్పూరి వెంకటేశ్వర్లు చేసిన సేవలు అభినందనీయమని ఎంపీపీ కాదా వెంకట రాంబాబు ఎంపీడీవో అబ్రహం లింకన్ పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటేశ్వర్లు దంపతులను పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొండేటి నాగేశ్వరరావు, సూరంపూడి సత్యనారాయణ, కదలి గోవిందరాజులు, టీడీపీ మండల అధ్యక్షుడు ముత్యాల వెంకట్రావు, టీడీపీ మండల అధికార ప్రతినిధి పచ్చల శ్రీనివాస్ ఏవో పి .సురేష్ , ఈవోపీఆర్డీ మోహన్ క ృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీ ఓ కవితతో పాటు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో వైసిపి చాలా బలంగా ఉంది

-బూత్ కమిటీ సమావేశంలో కోఆర్డినేటర్ పెండెం దొరబాబు



కోస్తాఎన్‌కౌంటర్, పిఠాపురం : అన్ని బూత్ స్థాయిలో ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని పిఠాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ పెండెం దొరబాబు అన్నారు. స్థానిక 29వ వార్డ్ లో జరిగిన బూత్ కమిటీ కన్వీనర్ సమావేశం లో పెండెం దొరబాబు పాల్గొన్నారు. బూత్ కమిటీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల్లోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్ నేతృత్వంలో చాలా బలంగా ఉందని చంద్రబాబు మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తెలుగు దేశం పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. జగన్ పథకాలను దొంగిలించిన చంద్రబాబు ప్రజలందరినీ మరొక్క సారి మభ్యపెట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. వైయస్సార్‌సీపీ ప్రతి కార్యకర్త కూడా సుశిక్షితులై పార్టీ కొరకు పని చేసి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వాడ సల్మాన్ రాజు, బి.డి. జె రాజ్ కుమార్, పాలిమేర రాజుబాబు, వజ్రపు బాబి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ



కోస్తాఎన్‌కౌంటర్, పోలవరం : పశ్చిమ గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంగ ప్రెసిడెంటు కైకరం శ్రీమంతుడు కొన శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా పోలవరంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్, కమ్మర గూడెం ఎం పి పి స్కూల్లో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు కనమార్లపూడి నాగేశ్వరరావు, మండల ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంటు ఎ.ఎస్ ప్రసాద్, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ మద్దు శ్రీనివాస గుప్త, సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ యెక్కిశెట్టి రవి తేజ, ఆర్య వైశ్యులు ఆయ్యప, గుప్త, సాయి ఎస్.అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ 'తూర్పు'

కో ఆర్డినేటర్‌గా అబ్బులు





కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ భీమా సంస్థ అధినేత బి చంద్రశేఖర్ నుండి ఉత్తర్వులు మేరకు కొత్తపేట నియోజకవర్గం లోని ఆలమూరు మండలంలోని కల్వచర్లకు గ్రామానికి చెందిన కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టార్ టి అబ్బులు రాష్ట్ర మధ్యమిక శిక్షా అభియాన్ నిర్వహించిన 8,9,తరగతులు ఆత్మ రక్షణ కార్యక్రమాలుకు బండి మార్షల్ ఆర్ట్స్ తూర్పుగోదావరి జిల్లా కో ఆర్డినేటర్ గా అబ్బులును నియమించారు ఈ సందర్భంగా అబ్బులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలోని 486 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,తరగతులు చదువుతున్న బాలికలు కు సరియైన వాతావరణంలో యుద్ధ నైపుణ్యం అనుభవం కలిగిన గురువులు చేత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ఆత్మ రక్షణా శిక్షణా తరగతులు దాడులు నుండి ఎదుర్కొనెందుకు శరీర కదలికలను ఎక్కడా ఎలా ఉపయోగించాలో దాడులు సంబంధించినపుడు ప్రమాదాలకు గురికాకుండా వాటిని ముందుగానేఎలా అంచనా వేయాలో ఆయన తెలియజేశారు జిల్లా బండి మార్షల్స్ ఆర్ట్స్ ఇంచార్జి లు ఎమ్ ల్ రావు టి వి వి రమణ అబ్బులు ను అభినందించారు తనను కో ఆర్డినేటర్ గా ఎంపిక చేసినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట బండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అధినేత బి చంద్రశేఖర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య





కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : మండలంలోని స్వామి నగర్ 42 వ డివిజన్‌కు చెందిన వివాహిత నేమాల సుధ (22) గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. ఇంద్ర పాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. స్వామి నగర్ నాలుగో వీధి చివర నివాసముంటున్న నేమాల దుర్గాప్రసాద్ తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 3 సంవత్సరాల క్రితం సుధతో వివాహం జరిగిందని ఇప్పటి వరకు పిల్లలు లేరని తెలిపారు. కుటుంబంలో ఎవరితో ఏ విధమైన గొడవలు లేవని నేను వేరే అతనితో ఫోన్ మాట్లాడుతున్నానని ఆ విషయం ఇంట్లో తెలిసిపోయిందని దీంతో పరువు పోతుందని ఉద్దేశంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్లో రాసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై సమాచారం రావడంతో రూరల్ తాహిల్దార్ సుబ్రహ్మణ్యంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించామని, పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ శంకర్ తెలిపారు.

చిత్తశుద్ధితో పని చేయండి

- 'సంక్షేమాన్ని' ప్రజలకు అందించండి
- డ్వామా ఎపిడి సత్యనారాయణ



కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో మండల సిబ్బంది చిత్తశుద్ధి లేకుండా పనిచేస్తున్నారని డ్వామా ఏపీడి ఎస్.వి.వి సత్యనారాయణ అన్నారు. జీలుగుమిల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తనిఖీ సిబ్బంది పరిశీలించిన అన్ని అంశాలను వెల్లడించారని ఉపాధి, వెలుగు గ ృహ నిర్మాణాల శాఖలలో అవినీతి జరిగినట్లు గుర్తించామని అన్నారు. అలాగే పని చెయ్యని కూలీలకు పనిచేసినట్లు నమోదు చేసి డబ్బులు ఇవ్వడం వంటి తప్పులు జరిగాయన్నారు. తప్పులు చేసిన సిబ్బందిని హెచ్చరించి మందలించామన్నారు. ఈ నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ ఎస్.ఆర్.పి ఎ విజయభాస్కర్, సహాయ డివివో ఎ సాగర్, వెలుగు ఏసి సిహెచ్ సుబ్బారావు, ఎంపీడీవో విప్పర్తి అన్నపాలిన, వెలుగు ఏపీఎం నరసింహారావు, ఉపాధి ఏపిఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం పర్యటనకు

ముస్లిం సోదరులు

కోస్తా ఎన్‌కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : పోలవరం నిర్మాణం ఒక అద్భుతమని మండలంలోని లక్కవరం గ్రామస్తులు తెలిపారు లక్కవరం గ్రామం నుంచి రెండు ఆర్టీసీ బస్సు లో పోలవరం సందర్శనకు వెళ్లారు గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దె బాబి ఉండవల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయాన్నే అల్పాహారం తీసుకుని బయల్దేరి వెళ్లారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలంతా తమ పిల్లలతో కలిసి పోలవరం పర్యటించి సంతోషం వ్యక్తం చేశారు పార్టీ సెక్రటరీ రామిరెడ్డి ముళ్లపూడి భీమరాజు మాట్లాడుతూ పోలవరం ఒక అద్భుతమని లక్కవరం నుంచి ఇప్పటివరకు నాలుగు బస్సులు వెళ్లాయని ఈ నెల 9 వ తారీకు మరో రెండు బస్సులు వెళ్తాయని ఎంపీ మాగంటి బాబు ఎమ్మెల్యే పీతల సుజాత సహకారంతో ఈ పర్యటన బస్సులను ఏర్పాటు చేశారని పోలవరం ఆహ్లాదాన్ని చూస్తుంటే మన జీవితంలో మరలా ఎప్పుడు చూడలే నీ ఆనందం కలుగుతుందని అన్నారు కొన్ని వేల మంది రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్న ఇంజనీర్లకు వర్కర్లకు వీరందరూ కలిసి వారికి రెండు చేతులతో కృతజ్ఞతలు తెలిపారు పోలవరం పర్యటనకు వెళ్లిన వారిలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగింటి ఆడపడుచులు ఉన్నారు.





మాదక ద్రవ్యమా.. మాయా ప్రపంచమా..?



- మొబైల్ ఫోన్లతో ముప్పు
- తల్లిదండ్రులు పిల్లలను ఓ కంట కనిపెట్టాలి
- మత్తు పదార్థాలతో చిత్తవుతున్న యువత
- డ్రగ్స్‌పై సమరం అందరి బాధ్యత

ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలను ప్రోత్సహించే వారి సంఖ్య పెరిగిపోతోంది. మొదటగా సాఫ్ట్‌డ్రింక్‌తో ప్రారంభమైన మత్తు, చివరకు మద్యపానీయాలు, గంజాయి, డ్రగ్స్ వరకు ఎగబాకుతున్నాయి. కుటుంబంలో పరిస్థితులు సక్రమంగా లేకపోవటం, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లోపించి పిల్లల ముందే పోట్లాడుకోవటం, భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులయి పిల్లలతో గడిపే సమయంలేక వారి బాగోగుల్ని వాళ్ల ఇష్టానికి వదిలేయటం, చెడు స్నేహాలు, ప్రేమ వైఫల్యాలు.. డ్రగ్స్‌కు బానిసలవటానికి కారణాలుగా ఉండవచ్చు.

కోస్తా ఎన్ కౌంటర్ కాకినాడ రూరల్ : ప్రస్తుత సమాజంలో మాదక ద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా పరిణమించాయి. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడంతో ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువత, జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారు. మత్తుకు బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడిన ప్రతి నలుగురిలో ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకు లోనైన వారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. దుర్వ్యసనాల బారిన పడుతూ యుక్తవయసులోనే అనారోగ్యానికి గురౌతున్నారు. శరీర అంతర్భాగం తూట్లుతూట్లుగా మారిపోవడంతో జీవచ్ఛవాల్లా జీవిస్తున్నారు. తులసి వనం లాంటి అడవులలో గంజాయి మత్తెక్కిస్తోంది. రోజుల తరబడి మత్తులో ముంచెత్తే ఈ మహమ్మారి యువతను లక్ష్యంగా చేసుకుంటోంది. కళాశాలల్లో చదివే విద్యార్థుల్లో చాలామంది ఈ అలవాటుకు బానిసవుతున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోకపోతే చేయిదాటే ప్రమాదం ఉంది.

తల్లిదండ్రులు కాస్త ఇవి గమనించండి..

గంజాయికి బానిసలుగా మారిన యువకుల ప్రవర్తనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. తల్లిదండ్రులు, తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. గంజాయి బానిసలుగా మారిన యువకుల కళ్లు కాస్త ఎరుపురంగులో కనిపిస్తూ ఉంటాయి. ఎక్కువగా ఒంటరిగా ఉండడానికి ఇష్టపడుతూ ఉంటారు. తాను ఉండే గదికి లోపలి నుంచి గడియ పెట్టుకుని గంటల తరబడి ఉండడం, ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా లేవడం చేస్తూ ఉంటారు. మాట్లాడే మాటలలో తేడాగా, కాస్తంత తడబడుతూ మాట్లాడుతూ ఉంటారు. శుభ్రతను ఎక్కువగా పట్టించుకోక మాసిన దుస్తులతో తిరుగుతుంటారు. కనీసం గడ్డం కూడా చేయించుకోరు. ఎందుకని అడిగితే ప్రస్తుత సినిమా ఫ్యాషన్ అంటూ గొప్పగా చెప్పుకుంటారు. డబ్బులు కోసం పదే పదే తల్లిదండ్రులపై ఒత్తిడిచేస్తుంటారు. డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలకు దూరంగా, సన్నిహితులకు, స్నేహితులకు దూరంగా గడపడానికి ప్రాధాన్యత ఇస్తూఉంటారు. అనవసరంగా కోపం తెచ్చుకుంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ స్వీయ సంభాషణకు (వారిలో వారే మాట్లాడుకోవడం) లోనవుతారు. డ్రగ్స్‌లో కూడా అనేక రకాలుంటాయి. ముక్కుద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజెక్షన్‌ల ద్వారా తీసుకునేవి, పొగద్వారా పీల్చేవి. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినప్పటికీ సిగరెట్లు తాగేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది.

పాఠశాల స్థాయిలో విలువల విద్యను ప్రోత్సహించాలి. పాఠశాల స్థాయినుంచే పిల్లలకు ధ్యానం, యోగ, కుటుంబ విలువలు, శారీరక, మానసిక ఆరోగ్యాల ప్రాధాన్యతను వివరిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. మనలోని నమ్మకం, ఆనందమే మన సమాజంలో స్థితిని నిర్ణయిస్తాయి. అయితే ఆ ఆనందాన్ని ఏవిధంగా సంపాదించుకుంటామన్నదే ముఖ్యం. తాత్కాలిక ఆనందాలు, సుఖాలు తర్వాత జీవితాన్ని ఎంతగా ప్రభావితం చేస్తాయో, ఎటువంటి పతనావస్థకి చేరుస్తాయో వారికి సరైన పద్ధతిలో వివరించాలి. మానవ విలువలతో కూడిన పెంపకాన్ని పిల్లలకు అందించాలి.

సాటి మనిషికి సహాయం చేసే అలవాటు పిల్లల్లో పెంచాలి

మాదకద్రవ్యాలకంటే కిక్‌నిచ్చే విషయాలు ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి. ఒక గంటసేపు కదలకుండా ఒకచోట కూర్చుని, ఒక విషయంపై శ్రద్ధపెట్టి తదేకంగా ధ్యానంచేస్తే వచ్చే కిక్ ఎన్ని మాదకద్రవ్యాలు తీసుకున్నా రాదు. అలాగే ఒక మంచి పనిచేసినప్పుడు, సాటి మనిషికి ఉపకారం, సహాయం చేసినప్పుడు, ఆకలితో అలమటిస్తున్న పేదవాళ్లకు కడుపునిండా అన్నం పెట్టినప్పుడు వచ్చే కిక్ ఎంతో బాగుంటుంది. ఇటువంటి విషయాలను ప్రతీ విద్యార్థికి అటు తల్లిదండ్రులు ఇటు



ఉపాధ్యాయులు చిన్నతనంనుంచి చెప్పగలగాలి.

గంజాయితో నరకమే...

గంజాయి స్కిజోఫ్రీనియాకి కారకం: గంజాయి పీల్చేవారి మానసిక స్థితి క్రమేణా అధ్వాన్నం అవుతుంది. వారు తరచూ, మనుషులు లేనిచోట మనుషులను చూడడం, మనుషుల మాటలను లేదా ఇతర శబ్దాలను, శూన్యంలో శబ్దాలను వింటున్నట్లుగా జరుగుతుంది. తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు హాని తలపెట్టే ఉద్దేశంతో ఉన్నారని భావిస్తూ ఉంటారు.

సంతాన ప్రాప్తికి దూరం

గంజాయి సేవించే పురుషులలో స్పెర్మ్‌కౌంట్ తగ్గిపోయి వారు తండ్రులు కాలేకపోవడం, స్త్రీలలో అండాలు తగ్గి, వారు గర్భవతులు కాలేకపోవడం కూడా జరుగుతుంది.

వికలాంగ శిశువుల జననం

బాగా గంజాయి పీల్చే స్త్రిలు గర్భవతులవుతే, వారికి కలగబోయే శిశువులు అవయవ లోపాలతో పుట్టే అవకాశం ఉంటుంది.

మెదడు మీద పెత్తనం:

మెదడు పనితీరు మందగిస్తుంది.

శరీరం అనారోగ్యమే

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్ర పిండాలు, కిడ్నీవ్యాధుల బారిన పడుతున్నారు. టిబి, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు. మత్తుపదార్థాలు సరదాకోసం అలవాటుచేసుకొని వాటికి బానిసలై అతి చిన్న వయసులోనే వృద్ధులుగా కనిపిస్తారు. జీవచ్ఛవాల్లా కాలం గడుపుతుంటారు.

మాదక ద్రవ్యాల కట్టడికి మూలాలను తొలగించే ప్రయత్నం చేయాలి

నిషేధం విధిస్తేనో లేక నియంత్రిస్తేనో మాదకద్రవ్యాల సమస్య అంతం అయ్యేనా. మాదకద్రవ్యాలను దొంగదారిలో యువతకు చేరవేసే అరాచక శక్తుల ప్రబావం పెరిగిపోతోంది. నిషేధంతోపాటు సమస్య మూలాల్లోకి వెళ్లి దాన్ని తొలగించే ప్రయత్నం చేయడం ద్వారా మాత్రమే సమస్యను అంతం చేయవచ్చు.

గంగనాపల్లిలో శిలాఫలకం ధ్వంసం

ధ్వంసంపై ఇంద్రపాలెం పోలీసులకు ఫిర్యాదు



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : అభివృద్ధిని తెలియపరుస్తూ ప్రభుత్వం వేస్తున్న శిలాఫలకాల కు రక్షణ లేకుండా పోతోంది.

గంగనాపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పంచాయతీ భవనానికి ఉన్న రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన సంఘటన చోటు చేసుకుంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఏడు గంటల సమయంలో పంచాయతీ సిబ్బంది శిలాఫలకం పగిలిపోయి ఉందని ఫోన్ చేశారాన్నరు. వెంటనే బయలుదేరి పంచాయతీకి వచ్చేసరికి



పంచాయతీ భవనానికి ఉన్న శిలాఫలకం ధ్వంసమై ఉందన్నారు. 2018 డిసెంబర్ 29వ తేదీన పంచాయతీ భవనాన్ని ఆధునీకరణ చేసి ఆ నిధులకు సంబంధించిన శిలాఫలకాన్ని పంచాయతీ భవనానికి పెట్టి రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి చేతులమీదుగా ప్రారంభించామన్నారు. ఈ శిలాఫలకాన్ని దుండగులు ధ్వంసం చేసి దానిపై



కిరోసిన్ పోసారన్నారు. దీనిపై ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేశామన్నారు. సమాచారం అందుకున్న ఇంద్రపాలెం పోలీస్ లు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. దీనికి బాధ్యులైన వారిని పట్టుకొని వారిని శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబు పాలనలో మహిళలకు భద్రత కరవు

వైసిపి నాయకురాలు సత్తి ఆదిలక్ష్మి

కోస్తాఎన్‌కౌంటర్, బిక్కవోలు : చంద్రబాబు పాలనలో మహిళలకు భద్రత లేదు అని అనపర్తి నియోజకవర్గం వై ఎస్ ఆర్ సి పి కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి పార్టీ నాయకురాలు శ్రీమతి సత్తి ఆదిలక్ష్మి అన్నారు నేడు బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామములో ప్రతి ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రవేశపెట్టబోయే నవరత్న పథకాలను ఈమె వివరించి వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని వైయస్సార్ పార్టీని బలపరచాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈవిడ మాట్లాడుతూ తెలుగుదేశం పరిపాలన వచ్చాక రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, గత ఎన్నికలలో ఆడపడుచులకు పెద్దన్నగా నిలబడతాను అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనలో మహిళలపై దాడులు పెరిగాయని మహిళా ఉద్యోగుల పట్ల టిడిపి శాసన సభ్యులు వ్యవహరించిన తీరుతో మహిళా లోకం సిగ్గు పడిందని , మరలా పసుపు కుంకుమ పథ



కం పేరుతో మహిళలను మరొక్కసారి వంచించడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మాటలు మహిళలు ఎవరు కూడా విశ్వసించరని ఈమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం పార్టీ కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శ ఎరకా రెడ్డి సత్య, మాజీ జెడ్పిటిసి కిలపర్తి సత్యనారాయణ, కర్రి పైడా రావు కానూరి శంకర్రావు కొవ్వూరి సుధాకర్ రెడ్డి పడాల దుర్గా ప్రసాద్ రెడ్డి కరీముల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





లీకేజీలకు మరమ్మతులు

కోస్తా ఎన్ కౌంటర్ కథనానికి స్పందన

కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : జీలుగుమిల్లి పంచాయితీకి చెందిన పైపు లైన్ లీకేజీ అయ్యి తాగునీరు వృధాగా పోతుందంటు 'కోస్తా ఎన్ కౌంటర్'పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. లీకేజీల బెడద దారంతా బురద.. పేరున ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి శుక్రవారం లీకేజీ అయిన పైపు మరమ్మత్తు పనులు చేశారు. గత 20 రోజులుగా పైపు లీకేజీ వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేపట్టడం ఆనందం అని గ్రామస్తులు తెలిపారు. సమస్య వచ్చిన ప్రారంభంలోనే పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు ఉండవని ఇలా రోజుల తరబడి సమస్యలు వదిలేయడం ద్వారా పెద్దది అవుతుందని అన్నారు. కోస్తా ఎన్ కౌంటర్ పత్రిక కథనం వల్ల అధికారులు స్పందించడం అభినందనీయమన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20